





# తెలంగాణ రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా జంగం మహేష్ స్వామి నియామకం

- ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహేష్ స్వామి
- సదాశివపేట అర్చకులు జంగం మహేష్ స్వామికి రాష్ట్రస్థాయిలో కీలక పదవి
- అర్చక సంఘం బలోపేతానికి కృషి చేస్తా: ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి జంగం మహేష్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన ప్రముఖ అర్చకులు జంగం మహేష్ స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ, మహేష్ స్వామిని ఈ కీలక పదవికి ఎంపిక చేసినట్లు తెలిపారు. గతంలోనూ రాష్ట్ర సహాయక కార్యదర్శిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన మహేష్ స్వామిపై - మిగతా3లో

### గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్

# పోచయ్యను అభినందించిన జగ్గారెడ్డి

- భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించిన జగ్గారెడ్డి
- పోచయ్యకు శాలువా కప్పి సన్మానించిన జగ్గారెడ్డి, యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు గోపాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్



### మై భారత్ నమోదు డ్రైవ్ విజయవంతానికి

# సమిష్టి కృషి చేయాలి

**జిల్లా సలహా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు**



**సంగారెడ్డి ప్రజా జ్యోతి:**
**జూలై 14:--**
యువతకు జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే మై భారత్ (మేర యువ భారత్–మై భారత్) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు - మిగతా3లో

### ఎస్ఐఆర్ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

**జోగిపేట 10వ వార్డులో ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణ**

**అందోల్, (ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని జోగిపేట మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ పిలుపునిచ్చారు. మంగళవారం 10వ వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పత్రాల స్వీకరణ - మిగతా3లో



## కల్హేర్.మాసంపల్లి వద్ద 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం. ఎస్ ఐ. రవి గౌడ్




**కల్హేర్, జూలై 14:. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసనపల్లి గ్రామ విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎంహెచ్ 24 ఏటీ 7729 నంబర్ గల లారీని మాసంపల్లి 161 జాతీయ రహదారిపై రామ్‌దేవ్ ధాబా సమీపంలో కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ చేసి పట్టుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న బియ్యం మరియు లారీని నారాయణఖేడ్ డీటీ సివిల్ సప్లై అధికారి సాజిద్దీన్కు అప్పగించారు. వారి పంచనామా ఆధారంగా సంబంధిత కేసు నమోదు చేసినట్లు కల్హే ర్ పోలీస్ స్టేషన్.ఎస్ ఐ రవిగౌడ్.తెలిపారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## ఒకే వ్యక్తికి 38 చోట్ల ఓటు హక్కు శోచనీయం

### హత్నూర తహసిల్దార్ షేక్ ఫర్వీణ బేగం

**హత్నూర 14 జూలై (ప్రజాజ్యోతి)** మండల కేంద్రమైన హత్నూర లో చర్చనీ అంశంగా మారిన హత్నూర గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి 38 చోట్ల ఓటు హక్కు ఉంది అని వైరల్ అయిన సమాచారాన్ని హత్నూర గ్రామ మైనార్టీ యూత్ అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు ఖదీర్, యువకులు వార్డ్ సభ్యులు,అబ్దుల్లా, షకీరా ఆసిఫ్ మరియు , యువ నాయకులు ఖదీర్ , చౌవోష్ ,అజ్జు,అఫ్రిది, పాషా, దానికి విచారణ చేయాలని హత్నూర ఎమ్మార్వో పర్వీన్ షేక్ గారిని కోరడం జరిగింది, దానికి తహసీల్దార్ గారికి విచారణ చేసి సూపర్వైజర్ ని పిలిచి ఆ వ్యక్తికి ఎన్ని ఓట్లు ఉన్నాయి విచారణకు ఆదేశిస్తే దీంo సూపర్వైజర్ ద్వారా అతనికి ఎక్కడ కూడా 38 చోట ఓట్లు లేవు అని విచారణ లో తెలియడం జరిగింది ఎమ్మార్వో గారు సమగ్ర విచారణ చేసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ ఇది పూర్తిగా అతనికి 38 చోట్ల ఓటు హక్కు లేదు అని అతనికి ఒకటే చోట ఓటు హక్కు ఉందని అది అవాస్తవమని, లేనిపోని వార్తలు సృష్టించొద్దని పూర్తిగా విచారణ చేసిన తర్వాతే మీడియాకు తెలపాలని చెప్పడం జరిగింది



## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

### --మహేష్ గుప్తా కు పలువురు అభినందనలు తెలిపారు




**శివ్వంపేట ప్రజాజ్యోతి జూలై 14:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం రూప్ల తండా గ్రామపంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థి విద్యార్థులకు శివ్వంపేట మాజీ జెడ్పీ సభ్యులు పబ్బ మహేష్ గుప్తా 30 మందికి మంగళవారం నాడు స్కూల్ బ్యాగులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్.మాట్లాడుతూ మా పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులకు సహకారం అందించిన మహేష్ గుప్తాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాట్రోత్ రాజు .రాష్ట్ర వాలీబాల్ ప్లేయర్ సంద్ర వినోద్.ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్. శ్రీకాంత్.సుమన్.తదితరులు పాల్గొన్నారు.

## నస్తీపూర్ లో విశ్వకర్మ సంఘం సమావేశం

## సంఘటిత శక్తితోనే హక్కుల పరిరక్షణ



**హత్నూర 14జూలై (ప్రజాజ్యోతి)** మండలంలోని దౌల్తాబాద్ పరిసర గ్రామాల విశ్వకర్మ కులస్థులు మంగళవారం రోజున శ్రీరామ కాలనీ నస్తీపూర్ శ్రీ రామాలయం లో నెలవారీ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఓం శ్రీ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వల్ల శేఖర్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ కులస్థులు సంఘటితంగా ఉంటేనే సమాజం లో మన హక్కుల పరిరక్షణ ఉంటుందన్నారు.ముఖ్యంగా మనకు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడానికి విశ్వకర్మ సంఘానికి భవనం కావాలని అన్నారు.దౌల్తాబాద్,కాసాల పరిసర ప్రాంతాల్లో స్థలం కేటాయించాలని సర్పంచ్ లకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ ప్రాంత ప్రజల భక్తుల కోసం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణం కావాలన్నారు.విశ్వకర్మ సంఘం సభ్యులు ప్రతి నెలా అమావాస్య రోజున జరిగే సమావేశంలో అందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓం శ్రీ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వల్ల శేఖర్‌చారి,ప్రదాన కార్యదర్శి సత్యనారాయణ చారి,ఉపాధ్యక్షులు కరుణాకర్ చారి,కోశాధికారి మల్లేశం చారి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గుర్తించాలి

## వినతి పత్రం సమర్పించుట



**హత్నూర 14 జూలై (ప్రజాజ్యోతి)** మండల ఉద్యమకారుల సమితి తరపున ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కోదండరాంకు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల కమిటీ అధ్యక్షులు చిన్న నర్సింలు అధ్యక్షులు బట్టు మారుతి రాజు ప్రధాన కార్యదర్శి పొట్లచెరువు నరేందర్ భోగయ్య సార్ రాజీవ్ గాంధీ బండగల నరసింహులు ఎరుపుల రాజు శ్రావణ్ కుమార్ గౌడ్ నజీర్ గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గోమారం ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలుర హాస్టల్ మెస్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం



**శివ్వంపేట (ప్రజాజ్యోతి) జూలై 14:** శివ్వంపేట మండలం గోమారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బాలుర హాస్టల్ మెస్ నిర్వహణతో పాటు మెయింటెనెన్స్ పనులను చేపట్టేందుకు ప్రముఖ కేటరింగ్ సంస్థల నుంచి టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ల ఆసక్తి గల సంస్థలు టెండర్ దరఖాస్తులను కళాశాల కార్యాలయం నుంచి పొందవచ్చని పేర్కొన్నారు. టెండర్ దరఖాస్తుల విక్రయం జూలై 15 నుంచి జూలై 21 మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.పూర్తి చేసిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం సీల్ చేసి కళాశాల ప్రాంగణంలోని టెండర్ బాక్సులో జూలై 21 మధ్యాహ్నం 2 గంటలలోపు వేయాలని సూచించారు.అనంతరం టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు పరిశీలిస్తామని తెలిపారు. టెండర్ దరఖాస్తు రుసుము రూ.500, ఈఎండీ రూ.5,000గా నిర్ణయించినట్లు ప్రిన్సిపల్ నారాయణ వెల్లడించారు. ఆసక్తి గల కేటరింగ్ సంస్థలు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

## శివ్వంపేటలో 33 గ్రాముల గంజాయి స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్.



**శివ్వంపేట (ప్రజాజ్యోతి) జూలై 14:** విశ్వసనీయ సమాచారం మేరకు శివ్వంపేట మండల కేంద్రంలోని గ్యాస్ గోదాం సమీపంలో గంజాయి విక్రయానికి యత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను శివ్వంపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు 33 గ్రాముల గంజాయి లభించింది.విచారణలో శివ్వంపేట మండలంలోని కొందరికి గంజాయిని విక్రయించి అక్రమంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుల వద్ద ఉన్న రెండు సెల్‌ఫోన్లను కూడా సీజ్ చేశారు.అనంతరం వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.అరెస్టు అయిన నిందితులు, మార్తమన్ గణేష్ (26),శభాష్‌పల్లి గ్రామం,గౌర హమేత్ సింగ్ (32),తూప్రాన్.పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా,విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని,గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# దౌల్తాబాద్‌లో ఘనంగా ఎంఆర్పీఎస్ ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ

సమాజ హక్కుల సాధనలో ఎంఆర్పీఎస్ పోరాటం చిరస్మరణీయం

మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి

హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం నాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ నాయకులు డీజే రవి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేవులపల్లి మహేష్ మాదిగ ఎంఆర్పీఎస్ ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు జెండాకు ఘనంగా వందనం చేసి ఎంఆర్పీఎస్ ఆశయాలను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ,ఎంఆర్పీఎస్ కేవలం ఒక ఉద్యమ సంస్థ మాత్రమే కాదని, అణగారిన మాదిగ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సామాజిక విప్లవ శక్తి అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈ ఉద్యమం వేలాది మంది కార్యకర్తల త్యాగాలు, ప్రజల విశ్వాసం, నాయకత్వ నిబద్ధతతో ముందుకు సాగుతోందని తెలిపారు.మాదిగ సమాజం దశాబ్దాలుగా ఎదుర్కొన్న సామాజిక, విద్యా, ఆర్థిక అసమానతలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకువచ్చిన ఘనత ఎంఆర్పీఎస్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ అనేది ఎవరిపైనా వ్యతిరేక పోరాటం కాదని, రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలు ప్రతి ఉపవర్గానికీ న్యాయంగా అందాలనే లక్ష్యంతో సాగుతున్న న్యాయమైన ఉద్యమమని వివరించారు.ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గురించి ప్రస్తావిస్తూ,వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ భవిష్యత్తు కోసం తన జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో ?













## సీడీఎంఏ ని కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

కోహీర్, జహీరాబాద్ మున్సిపాలిటీల సమస్యలపై వినతి



జహీరాబాద్, జూలై 14( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పరిధి లోని మున్సిపాలిటీల అభివృద్ధి, సిబ్బంది కొరతను అధిగమించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం తో ఎమ్మెల్యే మాణిక్ రావు హైదరాబాద్‌లోని సీడీఎంఏ (జణహీా)ని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు. కోహీర్ మున్సిపాలిటీలో సిబ్బంది కొరత గురించి కోహీర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సరిపడా సిబ్బంది లేరని, సిబ్బంది కొరత వల్ల పరిపాలన, పారిశుధ్య పనులకు ఆటంకం కలుగుతోందని వివరించారు. తక్షణమే మున్సిపాలిటీకి అవసరమైన పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని కోరారు. జహీరాబాద్ విలీన గ్రామాల అభివృద్ధి గురించి జహీరాబాద్ మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన టియు ఎఫ్ ఐడిసి నిధుల మంజూరు చేయాలని, విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.

# ఆడిట్ అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ

రికార్డు నిర్వహణపై అవగాహన...

ఆల్మాయిపేట్ గ్రామపంచాయతీలో ప్రత్యక్ష పరిశీలన





**అందోలు, (ప్రజాజ్యోతి):** ఇటీవల గ్రూప్-1 ద్వారా ఆడిట్ శాఖలో నియామకమైన నూతన అధికారులకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరిపాలన, రికార్డు నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించేందుకు అందోలు మండలంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సిద్ధాంతపరమైన శిక్షణతో పాటు ప్రత్యక్ష పరిశీలనకు ప్రాధాన్యతనిచ్చింది. శిక్షణలో భాగంగా ముందుగా అందోలు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ రికార్డుల నిర్వహణ, ఫైళ్ల భద్రత, కార్యాలయ రిజిస్టర్ల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆడిట్ నిర్వహణలో రికార్డుల ప్రాముఖ్యత, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణ, బాధ్యతాయుత పరిపాలన వంటి అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రాజేష్, మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) రవీందర్ రెడ్డి, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది రికార్డు నిర్వహణలో అనుసరించే విధివిధానాలను నూతన అధికారులకు వివరించారు. అనంతరం అధికారులు ఆల్మాయిపేట్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, నగదు పుస్తకాలు, ఆస్తుల నమోదులు, అభివృద్ధి పనులకు సంబంధించిన దస్త్రాలు, తీర్మాన రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఆల్మాయిపేట్ సర్పంచ్ బేగరి ప్రసాద్ గ్రామపంచాయతీ పరిపాలనా విధానాలను వివరించగా, గ్రామ కార్యదర్శి నిస్సార్ అహ్మద్ రికార్డుల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీ కిషన్ మాట్లాడుతూ, ఆడిట్ అధికారులు క్షేత్రస్థాయి పరిపాలనా వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటేనే సమర్థవంతమైన ఆడిట్ నిర్వహించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ కిషన్, ఎంపీడీఓ రాజేష్, ఎంపీవో రవీందర్ రెడ్డి, ఆల్మాయిపేట్ సర్పంచ్ బేగరి ప్రసాద్, గ్రామ కార్యదర్శి నిస్సార్ అహ్మద్, సూపరింటెండెంట్, మండల కార్యాలయ సిబ్బంది, గ్రూప్-1 ద్వారా ఎంపికైన ఆడిట్ శాఖ శిక్షణ అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన ఆడిట్ అధికారులకు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల్లో అమలవుతున్న రికార్డు నిర్వహణ వ్యవస్థపై ప్రత్యక్ష అనుభవం లభించడంతో పాటు, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఆడిట్ నిర్వహణకు అవసరమైన క్షేత్రస్థాయి అవగాహన పెంపొందిందని అధికారులు తెలిపారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్, బీఎల్ఓ, బీఎల్ఏల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యుడు, చేనేత సొసైటీ డైరెక్టర్ చిట్యాల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాలనీవాసుల నుంచి ఎన్యుమరేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇప్పటివరకు పత్రాలు సమర్పించని అర్హులైన ఓటర్లు తమ పరిధిలోని బీఎల్ఓ లేదా స్థానిక కౌన్సిలర్ను సంప్రదించి అవసరమైన పత్రాలను త్వరితగతిన అందజేయాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా జంగం మహేష్ స్వామి నియామకం

-మొదటిపేజీ తరువాయి

నమ్మకంతోనే, రాష్ట్ర కార్యవర్గంలో మరోసారి ఈ కీలకమైన బాధ్యతను అప్పగించినట్లు సంఘం వర్గాలు వెల్లడించాయి.ఈ నియామకంపై జంగం మహేష్ స్వామి స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మకు, ప్రధాన కార్యదర్శికి, కోశాధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 7,000 మంది అర్చకులకు సేవ చేసే గొప్ప అవకాశం తనకు దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, ఈ పదవి దక్కేలా తనకు పూర్తి సహకారం అందించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అడివయ్య స్వామితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ జంగం మహేష్ స్వామి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అర్చకుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తలారి కుమార్ను పరామర్శించిన నవోదయ సిద్ధార్థ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 14:** ఐ.ఎన్.హెచ్.ఆర్.పి.కె రాష్ట్ర ఉపాధ్యక్షులు తలారి కుమార్ అనారోగ్యానికి గురై హైదరాబాద్లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయంతెలుసుకున్న ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్ నవోదయ సిద్ధార్థ మంగళవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా నవోదయ సిద్ధార్థ మాట్లాడుతూ..తలారి కుమార్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కుంగ్ ఫూ గ్రాండ్ మాస్టర్ పోచయ్యను అభినందించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి** కుంగ్ ఫూ కరాటే కటాలో అద్భుతమైన ప్రదర్శన చూపినందుకు, కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించినందుకు 1,212 బృందానికి గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఏప్రిల్ 26న గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఈ ప్రదర్శన జరిగింది. మూడు రోజుల క్రితం అధికారికంగా రికార్డును ధృవీకరిస్తూ సర్టిఫికెట్లను లండన్ నుంచి పంపించారు. ఈ ప్రదర్శనలో సంగారెడ్డి జిల్లాకు చెందిన కుంగ్ ఫు మాస్టర్ పోచయ్య తో పాటు అతని శిష్య బృంద సభ్యులు పాల్గొన్నారు. కుంగ్ ఫూ క్రీడకు సంబంధించి ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలిసారిగా పోచయ్య బృందం ఈ అరుదైన ఘనతను సాధించింది. గతంలో ఉన్న ప్రపంచ రికార్డు వీరు బద్దలు కొట్టారు. గతంలో గంటలో 600 మంది కలిసి 30 సార్లు కటా ప్రదర్శించారు. ప్రస్తుతం బృందం కేవలం అరగంటలోనే 72 సార్లు కటా ప్రదర్శించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించారు. ఈ సందర్భంగా మంగళవారం సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని పోచయ్య కలిశారు. తాము నెలకొల్పిన రికార్డు గురించి ఆయనకు వివరించారు. అభినందించు ఈ విషయమై సంతోషం వ్యక్తం చేసిన జగ్గారెడ్డి, పోచయ్యను శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.

## మై భారత్ నమోదు డ్రైవ్ విజయవంతానికి సమిష్టి కృషి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో మై భారత్ నమోదు డ్రైవ్కు సంబంధించి జిల్లా సలహా కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతను దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మై భారత్ కార్యక్రమంలో యువత ఎక్కువ సంఖ్యలో నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మై భారత్ పోర్టల్లో నమోదు చేసుకున్న యువతకు వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, నాయకత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు మరియు యువజన అభివృద్ధికి సంబంధించిన అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. జిల్లాలో నిర్దేశించిన నమోదు లక్ష్యాలను సాధించేందుకు గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, క్రీడా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ల మై భారత్ జిల్లా కార్యక్రమ అధికారి ఎం. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో జూలై 1 నుంచి ఆగస్టు 15 వరకు మై భారత్ ఇంటెన్సివ్ నమోదు మరియు అవగాహన డ్రైవ్ కొనసాగుతోందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, యువజన సంఘాలు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ విభాగాలు, క్రీడాకారుల భాగస్వామ్యంతో యువతను పెద్ద ఎత్తున మై భారత్ పోర్టల్లో నమోదు చేయించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ జ్యోతి, జిల్లా పరిషత్ సిఈఓ జానకి రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే. ధనంజనేయులు, జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ శాఖ అధికారులు, మై భారత్ జిల్లా కార్యక్రమ అధికారి జి. కిరణ్ కుమార్, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సీసీ ప్రోగ్రాం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయ పెట్టుబడి ఆఫర్లతో జాగ్రత్త: కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి



**కల్హేర్ , జూలై 14. (ప్రజా జ్యోతి):** అధిక లాభాలు వస్తాయని ఆశ చూపిస్తూ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేని సంస్థలు, ఆన్లైన్ పెట్టుబడి పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక రాబడులు వస్తాయని చెప్పే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనేది తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. అలాగే బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్వర్డ్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సీఐ వెంకట్ రెడ్డి కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇటువంటి సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## సీడీఎంఏ ని కలిసిన ఎమ్మెల్యే మాణిక్రావు

**కోహీర్, జహీరాబాద్ మున్సిపాలిటీల సమస్యలపై వినతి**




**జహీరాబాద్, జూలై 14( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల అభివృద్ధి, సిబ్బంది కొరతను అధిగమించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె.మాణిక్రావు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు మాజీ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజింతో ఎమ్మెల్యే మాణిక్ రావు హైదరాబాద్లోని సీడీఎంఏ (జణహిూ)ని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు. కోహీర్ మున్సి పాలిటీలో సిబ్బంది కొరత గురించి కోహీర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సరిపడా సిబ్బంది లేరని, సిబ్బంది కొరత వల్ల పరిపాలన, పారిశుధ్య పనులకు ఆటంకం కలుగు తోందని వివరించారు. తక్షణమే మున్సిపాలిటీకి అవసరమైన పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని కోరారు. జహీరాబాద్ విలీన గ్రామాల అభివృద్ధి గురించి జహీరాబాద్ మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన టియు ఎఫ్ ఐడిసి నిధుల మంజూరు చేయాలని, విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగు దలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.

## వర్షాలు కురవాలని 11 హనుమాన్ ఆలయాలకు పాదయాత్ర.

**కల్హే ర్. 14.జూలై. ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా తిమ్మనగర్‌కు చెందిన భక్తులు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ 11 హనుమాన్ ఆలయాలకు పాదయాత్ర చేపట్టారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని ఫతేపూర్, బీబీపేట్, పోచాపూర్, అంతర్గావ్ గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు.

## పరుగులు పెడుతున్న బుల్లెట్ ట్రైన్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. దీనిలో భాగంగానే ఫ్యూచర్ సిటీ సహా బుల్లెట్ ట్రైన్, మెట్రో వ్యవస్థలను కీలకంగా తీసుకుంది. మెట్రో ను సైతం ప్రభుత్వమే కొనుగోలు చేసింది. దీనిని విస్తరించే ప్రతిపాదనను కూడా సర్కారు సిద్ధం చేసింది. ఇక, ఫ్యూచర్ సిటీని 14 వేల ఎకరాలకు పరిమితం చేయాలని అనుకున్నా.. ఇప్పుడు దాదాపు మరో 14 వేల ఎకరాలకు విస్తరించనుంది. మరోవైపు బుల్లెట్ రైల్ కారిడార్ ప్రతిపాదనలు కూడా రెడీ అవుతున్నాయి. ఇవన్నీ.. చెప్పుకోనేందుకు బాగానే ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏమేరకు సాకారం అవుతాయన్నది ప్రశ్నగా మారింది. దీనికి కారణం.. భూముల సమస్యే. అటు ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ (2013 నాటి చట్టం) చేపట్టాలని నిర్ణయించారు. కానీ, దీనికి అనుకున్న విధంగా ప్రజల నుంచి రెస్పాన్స్ రాలేదు. పైగా.. రాజకీయ జోక్యం పెరిగిందన్న టాక్ కూడా వినిపిస్తోంది. దీంతో భూసేకరణ వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఇక, బుల్లెట్ ట్రైన్‌కు ఆదిలోనే రెడ్ సిగ్నల్స్ పడుతున్నాయి. బహదూర్‌పురలో భూములు ఇచ్చేందుకు రైతులు ససేమిరా అంటున్నారు. పైగా ఈ భూముల్లోనే ఎక్కువగా పంటలు పండుతుండడంతో రైతులకు సెంటిమెంటుగా మారింది. దీంతో వారు సదరు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటికే చేపట్టిన సర్వేలో 30 శాతం మంది తమ భూములు ఇవ్వబోమని చెబుతున్నారు. ఒకవేళ భూములు కావాలంటే బహిరంగ ధరలకు కొనుగోలు చేయాలని చెబుతున్నారు. ఇది సర్కారుకు మరింత భారంగా మారనుంది. మెట్రో పరిస్థితి కూడా దాదాపు ఇలానే ఉంది. ఒకవైపు భూముల సమస్యలతో పాటు.. మెట్రో అలైన్‌మెంటు విషయంలో చోటు చేసుకున్న విమర్శలు రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నాయి. మరోవైపు కేంద్రం నుంచి ఆశించిన మేరకు సహకారం లేదని సీఎం రేవంత్ స్వయంగా చెబుతున్నారు. రుణం విషయంలోనూ సర్కారు స్పందించడం లేదని అంటున్నారు. ఈ పరిణామాలతో ఈ మూడు ప్రాజెక్టులు కూడా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా మారడం గమనార్హం. కానీ, మరో రెండు సంవత్సరాల్లో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వీటిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## మాజీ మంత్రి ఓటు గల్లంతు

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న వేళ మాజీ మంత్రి ఓటే గల్లంతు కావడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణకుమారి పేరు గుంటూరు నగర ఓటరు జాబితాలో కనిపించకపోవడంతో ఆమె అధికారులను ఆశ్రయించారు. ఒక మాజీ మంత్రి ఓటే లేకపోతే సామాన్య ఓటర్ల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఓటరు జాబితాలో తన పేరు లేదని ఎన్నికల అధికారులు చెప్పడంతో అరుణకుమారి ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం గుంటూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన ఓటును పునరుద్ధరించాలని కోరారు.డాక్టర్ శనక్కాయల అరుణకుమారి 1999 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రెండో మంత్రివర్గంలో ఆమెకు మంత్రి పదవి దక్కింది.ఇదిలా ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. ఇంటింటి సర్వే, డిజిటలైజేషన్ ప్రక్రియకు జూలై 14

# హరీష్ రావు వ్యాఖ్యలు అవాస్తవం

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు**

**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 14:** మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నారాయణఖేడ్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన నాయకులు ఇప్పుడు తామే అన్నీ చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2017లో నారాయణఖేడ్ ప్రజలు తాగునీరు, సాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సింగూరు జలాలను మిడ్ మానేరు ప్రాజెక్టుకు తరలించి ఖేడ్ ప్రజలను గోసపెట్టిన చరిత్ర హరీష్ రావుదేనని ఆరోపించారు. ఆ సమయంలో తాను ప్రజల తరపున పాదయాత్రలు, ఆందోళనలు నిర్వహిస్తూ నీటి సమస్య పరిష్కారం కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల పేరుతో ప్రజలను మభ్యపెట్టడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లు మాత్రమే ఏర్పాటు చేశారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తిమ్మాపూర్, నాగన్ పల్లి, కడపల్ గ్రామాల్లో కొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తూ లో-వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటోందన్నారు. నల్లవాగు ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో గతంలో నిధులు దుర్వినియోగం చేశారని, కాలువల పూడికతీత, బుష్ కటింగ్ వంటి పనులు చేపట్టలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన చొరవతో హిటాచీలు, జేసీబీల సహాయంతో పూడికతీత పనులు చేపట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించామని తెలిపారు.ల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ.47 కోట్లతో ఏటీసీ సెంటర్, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే రూ.3.75 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కు ఏర్పాటు చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. రైతు సబ్సిడీలను పునరుద్ధరించడంతో పాటు రైతుభరోసా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నారాయణఖేడ్ రోడ్ల గుంతలు కూడా పూడ్చలేని నాయకులు ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ నాయకుల నిరాధార ఆరోపణలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, తనపై, ఎంపీపై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## రేవంత్ ఐదున్నర ఏళ్ల సీఎం..

**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాలలో గతంలో చూడని ముచ్చట రానున్న కాలంలో చూడబోతున్నామా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఉమ్మడి ఏపీ కానీ అంతకు ముందు ఆ తరువాత విభజన ఏపీలో తెలంగాణాలో కానీ అయిదేళ్ళ సీఎంలను ఇంకా చెప్పాలంటే అంతకు తక్కువ పదవీ కాలం పనిచేసిన ముఖ్యమంత్రులనే అంతా చూశారు. అతి తక్కువ కాలం పనిచేసిన నెల రోజుల సీఎం గా నాదెండ్ల భాస్కరరావు ఒక రికార్డు క్రియేట్ చేశారు. ఇపుడు అయిదున్నరేళ్ళకు పైగా సీఎం గా పనిచేసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త రికార్డు క్రియేట్ చేయబోతున్నారా అంటే రేవంత్ రెడ్డి మాటలను బట్టి చూస్తే జరగబోయేది అదే అని అర్థం అవుతోంది ఆరు నెలలు ముందుకు : రేవంత్ రెడ్డి తాజాగా ఖమ్మం జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఎన్నో ఆలోచనలు ప్రశ్నలు చర్చలకు తావిస్తున్నాయి. ఆయన ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాకు షెడ్యూల్ ప్రకారం 2028 డిసెంబర్ లో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే ఈ ఎన్నికలు 2029 మే లేదా జూన్ లో జరుగుతాయని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. ఈ లెక్కన చూస్తే మరో ఆరేడు నెలల పాటు తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని అర్థం అవుతోంది. అంతే రేవంత్ రెడ్డి ఏకంగా అయిదున్నర ఏళ్ళకు పైగా ముఖ్యమంత్రిగా ఉంటారని కూడా దీనిని బట్టి చెప్పుకోవాల్సి ఉంటుంది.అదే జరిగితే తెలంగాణాలో విపక్షాలకు అది భారీ షాక్ అని చెప్పాల్సి ఉంటుంది. విపక్షాలు అంటే బీజేపీ కాదు, బీఆర్ఎస్ అని కూడా ఇక్కడ భావించాలి. ఎందుకంటే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీ తలచుకుంటేనే తెలంగాణాలో సార్వత్రిక ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడతాయి. దాంతో మరో రెండేళ్ళు ఆగండి మనదే ప్రభుత్వం అని తరచూ బీఆర్ఎస్ అగ్ర నేతలు జనాలకు పార్టీ జనాలకు చెబుతున్నారు. ఇపుడు వారే దిగాలు పడాల్సి ఉంటుంది. రాజకీయాల్లో ప్రతీ క్షణం విలువ అయినదే. అలాంటిది ఏకంగా ఆరేడు నెలలు కాంగ్రెస్ కి అదనంగా కలసి వస్తే కనుక కచ్చితంగా తెలంగాణా రాజకీయ సమీకరణలనే అది సమూలంగా మార్చేసే చాన్స్ ఉంటుంది. అలాంటపుడు మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశమూ ఉండొచ్చు. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి చెప్పిన ఈ మాటలు అయితే ఇపుడు తెలంగాణా రాజకీయాల్లో బిగ్ డిబేట్ గా మారబోతున్నాయని చెప్పక తప్పదు. దేశంలో ఇందిరమ్మ తరువాత : ఇక రేవంత్ రెడ్డి అన్న మాట ప్రకారమే తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు మరో ఆరు నెలల పాటు పొడిగించబడితే మాత్రం కచ్చితంగా రేవంత్ రెడ్డి రికార్డు క్రియేట్ చేసినట్లే. దేశంలో ఆరేళ్ళ పాటు ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ టైంలో పనిచేశారు. ఆ విధంగా రేవంత్ రెడ్డి కూడా అయిదేళ్ళకు మించి అయిదున్నరేళ్ళ పాటు సీఎం గా పనిచేస్తే అది ఎప్పటికీ బ్రేక్ చేయలేని రికార్డుగా ఉండే అవకాశం ఉంది. ఏది ఏమైనా రేవంత్ రెడ్డి తాజా సభలో చేసిన సంచలన కామెంట్స్ బిగ్ డిబేట్ కి దారి తీస్తున్నాయి. మరి దీని మీద బీఆర్ఎస్ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాల్సిందే.

**కేరాఫ్ ఎంహెచ్ ఆర్డీ భవన్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ చతురతను మరోసారి చాటుకున్నారు. ఎంసీహెచ్ఆర్డీలో నిర్మించిన తన క్యాంపు ఆఫీసును మీడియా అందరికీ చూపించారు. బీఆర్ఎస్ చేస్తున్న అల్ట్రా లగ్జరీ..వందల కోట్ల బడ్జెట్ వంటి ఆరోపణలకు లైవ్ స్పందన ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో పాటు తాను కూడా స్వయంగా వారితో పాటు తిరిగారుఈ వ్యతిరేక ప్రచారాలకు చెక్ పెట్టాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఎలాంటి దాపరికం లేదనే సంకేతాన్ని ఇస్తూ.. ఏకంగా మీడియా ప్రతినిధులందరినీ స్వయంగా నూతన క్యాంపు ఆఫీస్ ప్రాంగణంలోకి తీసుకెళ్లి ప్రతి విభాగాన్ని చూపించారు. భవనం లోపల ఉన్న ఇంటీరియర్ డిజైన్ల నుండి ప్రతీ చిన్న విషయాన్ని జర్నలిస్టులకు దగ్గరుండి వివరించారు. లగ్జరీ హంగులు, ఆర్భాటాలు లేకుండా ఒక సాదాసీదా మధ్యతరగతి ఇల్లు ఎలా ఉంటుందో, ఈ ప్రభుత్వ భవనం కూడా అలాగే ఉందనే విషయాన్ని కళ్లారా చూసేలా మీడియాకు స్పష్టమైన విజువల్స్ అందించారు. ముఖ్యంగా నివాస నిబంధనల పరిధిలోనే, పరిపాలనకు అవసరమైన రీతిలో మాత్రమే నిర్మాణం జరిగిందని రుజువు చేశారు.జర్నలిస్టులను స్వయంగా రెస్ట్‌రూమ్ వరకు తీసుకెళ్లిన ఆయన.. గత కేసీఆర్ పాలనలో కట్టిన ప్రగతి భవన్ లాగా నా ఆఫీసులో ఎలాంటి బుల్లెట్‌ప్రూఫ్ బాత్‌రూమ్స్ లేవు అంటూ సెటైర్లు వేశారు.